ప్రజాశక్తి
శుక్రవారం 29 డిసెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి

ఆగదు మా పోరాటం..!

◆ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల నిరసన

సోమందేపల్లిలో ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపుతున్న అంగన్‌వాడీలు

అధికారంలోకి రాగానే మొదటి వారంలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీని ఇచ్చిన వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తమను మోసం చేశారని అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకుంది. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో వినూత్నంగా నిరసన తెలిపారు. సమస్యలను రాసి ముఖ్యమంత్రికి పోస్టుకార్డులను పంపారు. అంగన్‌వాడీలకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నుంచి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ముఖ్యమంత్రి స్పందించి సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదంటూ అంగన్‌వాడీలు స్పష్టం చేస్తున్నారు.

వార్త 6లో

సీట్లపై స్పష్టత

◆ చకచకా పావులు కదుపుతున్న వైసిపి
◆ మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులు ఖరారు
◆ పలు చోట్ల మొదలైన నిరసనలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేస్తోంది. మూడు నాలుగు అసెంబ్లీ స్థానాలు మినహా అన్ని చోట్లా ఎవరుంటారన్న దానిపై స్పష్టతనిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలున్నాయి. ఇందులో అనంతపురం, రాప్తాడు, తాడిపత్రి వరకు మార్పు ఉండే అవకాశాలేనట్టు తెలుస్తోంది. తక్కిన స్థానాల్లో కళ్యాణదుర్గం, పెనుకొండ, కదిరి, శింగనమల, రాయదుర్గం అసెంబ్లీ స్థానాల్లో మార్పున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్య నాయకులందరికీ ఎవరు ఎక్కడి నుంచి ఉండనున్నారన్నది స్పష్టతనిచ్చారు.

మార్పులు, చేర్పులు ఇలా ఉండనున్నాయి ?

కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి ఉషచరణ్ శ్రీకి పెనుకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జీగా నియమించే అవకాశాలున్నాయి. ఈ మేరకు మంత్రి ఉషశ్రీచరణ్ స్వయంగా మీడియా ప్రతినిధుల ముందు ప్రకటించడం చర్చనీయాంశమవుతోంది. పెనుకొండ ఎమ్మెల్యేగానున్న శంకర నారాయణను అనంతపురం పార్లమెంటు బరిలో దింపనున్నట్టు తెలుస్తోంది. కళ్యాణదుర్గం నియజకవర్గం నుంచి అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యను బరిలో దింపే యోచనలోనున్నట్టు తెలుస్తోంది. ఇక కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఈసారి పోటీ చేసే అవకాశం లేదు. మహమ్మద్ ఇక్బాల్‌కు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బాధ్యతలివ్వనున్నారు. శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ఈసారి అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. ఇక్కడ ఎవరైతే బాగుంటుందన్నది వారే ప్రతిపాదించాలని అధిష్టానం కోరినట్టు తెలుస్తోంది. మాజీ మంత్రి శమంతకమణికి నియమించే అవకాశాలున్నాయన్న ప్రచారం నడుస్తోంది. రాయదుర్గం విప్ కాపు రామచంద్రారెడ్డి ఈసారి అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. ఈయనకు కూడా ఆయన సూచించిన వ్యక్తికే ఇస్తామని చెప్పినట్టు సమాచారం. హిందూపురం పార్లమెంట్‌కు గోరంట్ల మాధవ్‌కు అవకాశం లేనట్టుగానే తెలుస్తోంది. ఆయన స్థానంలో కర్నాటకు చెందిన శాంతమ్మకు చోటు లభించే అవకాశముందని ప్రచారం నడుస్తోంది. ఇలా మెజార్టీ స్థానల్లో వైసిపి మార్పులు చేపడుతోంది.

శ్రీసత్యసాయి జిల్లా వైసిపిలో ముసలం

◆ కదిరి, పెనుకొండలో నిరసన సెగలు ◆ కదిరిలో 16 మంది కౌన్సిలర్ల రాజీనామాలు

కదిరి టౌన్ : శ్రీ సత్యసాయి జిల్లా అధికార పార్టీలో టికెట్ కేటాయింపు వ్యవహారం చిచ్చురాజేసింది. సిట్టింగ్‌లకు కాకుండా ఇతరులకు టికెట్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆపార్టీ నేతలు రాజీనామాలు చేశారు. మరికొందరు రాజీనామాలు చేస్తామని అధిష్టానానికి తెలియజేశారు. కదిరి నియోజకవర్గానికి సంబంధించి 2024 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కాకుండా మరొక వ్యక్తికి టికెట్టు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కదిరి మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు గురువారం వారి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కదిరిలో అసమ్మతి నాయకులు రాజీనామా లేఖలను మీడియా ఎదుట చూపించారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి మద్దతుగా 16 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు రాజీనామా చేసినట్లు కౌన్సిలర్ నూరుల్లా ఖాసీంవలి, సాయి ప్రణీత్‌రెడ్డిలు తెలిపారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి వైసిపి టికెట్ కేటాయించకపోతే నియోజకవర్గంలోని పార్టీ, ఇతర అన్ని పదవులకు నాయకులందరూ రాజీనామాలు చేస్తారని ప్రకటించారు.

కదిరిలో రాజీనామా చేసిన లేఖలను చూపుతున్న కదిరి కౌన్సిలర్లు

పెనుకొండలో శంకర్‌నారాయణకే టికెట్టు ఇవ్వాలి

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం వైసిపిలోనూ టికెట్టు చిచ్చు రాజుకుంది. ఈ సారి ఎన్నికల్లో ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే శంకరనారాయణకు కాకుండా మంత్రి ఉషశ్రీ చరణ్‌కు టికెట్టు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల మండలాల్లో వైసిపి నాయకులు నిరసన తెలిపారు. శంకర నారాయణకు టికెట్టు ఇవ్వకపోతే కొత్త అభ్యర్థికి తాము సహకరించమని ఖరాకండీగా తెగేసి చెప్పారు.

సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులందరికీ అందించడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో ముందుకుసాగి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. 25 వేల ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయని వాటిని వేగవంతంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసయ్య, జిల్లా వైద్యాధికారి ఎస్ వి కష్టారెడ్డి, డిటిహెచ్ ఓ తిప్పేంద్ర నాయక్, డీఈఓ మీనాక్షి, డి టి ఓ విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంల గోడౌన్ తనిఖీ

ధర్మవరం టౌన్ : జిల్లాకు సంబంధించిన ఈవిఎంలను భద్రపరిచిన గోదాము వద్ద తప్పనిసరిగా నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారుల ను ఆదేశించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ఈవిఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను గురువారం కలెక్టర్ తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆర్డీవో రమేష్ రెడ్డి, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రతినిధులు ఉన్నారు.

బెదిరింపులకు బెదరం..!

◆ కొనసాగుతున్న ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల సమ్మె ◆ ఆర్డీవో కార్యాలయం వద్ద వంటావార్పు

కొత్తచెరువులో డిఇఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

ప్రజాశక్తి-కొత్తచెరువు

సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దానిపై స్పందించకుంటే బెదిరింపులకు దిగడం దుర్మార్గం అని, ఇలాంటి బెదిరింపులకు బెదిరేది లేదని ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు స్పష్టం చేశారు. కొత్తచెరువులోని డిఇఒ కార్యాలయం వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు గురువారం నాడు కొత్తచెరువు డిఇఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అంతకుముందు ఫ్లకార్డులను చేతబట్టుకుని ర్యాలీ చేపట్టారు. డిఇఒ కార్యాలయం వద్ద బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విధులకు హాజరుకావాలంటూ సంబంధిత ఉన్నతాధికారుల ద్వారా పంపిన ఛార్జిమెమో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓపిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెలోకి వెళ్లినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం విచారకరం అన్నారు. సమస్యలపై పోరాడుతున్న తమతో చర్చలు జరపకుండా విధులకు హాజరు కావాలంటూ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగులు అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పార్ట్ టైం విధానం రద్దు చేసి ఫుల్ టైం కాంటాక్ట్ విధానాన్ని అమలు చేయాలన్నారు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం డీఈవో మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు హరి ప్రసాద్ రెడ్డి, చంద్ర, సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘాల నాయకులు ఓబులేసు, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

వంటావార్పుతో నిరసన

పుట్టపర్తి రూరల్ : సమగ్ర శిక్షా ఉద్యోగులు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె గురువారం 9వ రోజుకు చేరుకుంది. నిరసనలో భాగంగా దీక్షా శిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కొత్తచెరువులో డిఇఒ కార్యాలయం ముట్టడి అనంతరం దీక్షాశిబిరం వద్ద వంటావార్పు నిర్వహించి, అక్కడే సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తొమ్మిది రోజుల నుంచి నిరసన దీక్షలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్ల యినా లేదన్నారు. చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరిద్దామనే ఆలోచన చేయకపోవడం విచాకరం అన్నారు. ప్రభుత్వం స్పందించ కుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు శ్రీనివాసులు, వెంగమనాయుడు, ఎర్రిస్వామి సుధాకర్, నరేష్, బ్రహ్మానందరెడ్డి, బాబు, చిన్న రాయుడు, శకుంతల బాయి, రేణుక పాల్గొన్నారు.

'ఆడలేం ఆంధ్ర..!

క్రీడలను ప్రోత్సహించాలన్న పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే ఆచరణలో ఈ కార్యక్రమం అట్టప్లాప్ అయ్యిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొలిరోజు అట్టహాసంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం తరువాత తగ్గిపోయింది. క్రీడాకారులు లేక మైదానాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. యువత ఉత్సాహం చూపకపోవడం, నిధుల లేమితో ఈ కార్యక్రమం

◆ ఆదిలోనే అట్టర్ ప్లాప్
◆ క్రీడాకారులు రాక ఖాళీగా మైదానాలు
◆ యువతను రప్పించేందుకు సచివాలయ సిబ్బంది అవస్థలు
◆ వెంటాడుతున్న నిధుల లేమి

ప్రజాశక్తి-హిందూపురం

నిర్మానుష్యంగా ఉన్న ఎంజిఎం మైదానం

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా 43 సచివాలయాల పరిధిలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ క్రీడల్లో పాల్గొనడానికి 966 జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయి. వీరందరిని పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో ఆడించాల్సి ఉంది. రోజు వందల సంఖ్యలో క్రీడాకారులు క్రీడా మైదానానికి వచ్చి వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనాలి. అయితే క్రీడాకారులు రాకపోవడంతో మైదానాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుధ, గురువారాల్లో ఇదే పరిస్థితి కన్పించింది. ప్రతిరోజూ సచివాలయ ఉద్యోగులు, క్రీడలను పర్యవేక్షించడానికి నియమించిన వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు మాత్రమే మైదానాల్లో కనిపిస్తున్నారు. మైదానాలకు వచ్చిన సచివాలయ ఉద్యోగులు వివిధ క్రీడలు ఆడడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఫోన్ చేసి రావాలని పిలిచినప్పటికీ కనీస స్పందన కనిపించడం లేదు. దీంతో ఉదయం ప్రారంభం కావాల్సిన ఆటల పోటీలు మధ్యాహ్నం సమయంలో అలా ప్రారంభించి... ఇలా ముగిస్తున్నారు.

నిధుల లేమి..!

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. దీని కోసం నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పింది. క్షేత్ర స్థాయిలో చూస్తే ఇప్పటి వరకు నిధులు విడుదల చేసిన దాఖలాలు కన్పించలేదు. నిధులు లేక వీటి నిర్వహణ భారం మోయలేక పురపాలక సంఘంలో సంబంధిత అధికారులు, పంచాయితీ పరిధిలో కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారు. క్రీడా పోటీలు నిర్వహణ కోసం సచివాలయానికి రూ 10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఆ నిధులు మాత్రం విడుదల కాలేదు. పురపాలక సంఘంలో జనవరి 6వ తేదీ వరకు, గ్రామస్థాయిలో 9వ తేదీ వరకు పోటీలు నిర్వహించాల్సి ఉంది. ఒక్కరోజు పోటీకి నిర్వహించాలి అంటే కనీసం రూ.6 నుంచి రూ.8 వేలు ఖర్చు అవుతున్నదని కార్యదర్శులు గగ్గోలు పెడుతున్నారు. ఆట ప్రారంభం రోజు పాఠశాల విద్యార్థులను తీసుకుని వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించినా ఆ తరువాత ఆ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించలేకపోతున్నారు. 2వ రోజు బుధవారం నాడు 26 చెట్లు పాల్గొనాల్సి ఉన్నప్పటికీ ఆరు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. మూడవరోజు గురువారం నాడు 47 జట్లు పాల్గొనాల్సి ఉన్నప్పటికీ అతి కష్టం మీద 11 జట్లతో సచివాలయ ఉద్యోగులు, పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు కలిసి ఆడించారు.

యువత ఓట్ల కోసం పోటీలు

యువతకు ఉపాది కల్పించ లేక పోవడంతో ప్రభుత్వంపై వ్యతిరేకతను తగ్గించుకునేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తెరపైకి తెచ్చిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిని అర్థం చేసుకున్న యువత క్రీడా పోటీలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. పోటీలకు యువకులు రాక పోవడంతో ఉన్నతాధికారుల ఒత్తిడి భరించ లేక సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు కొన్ని ప్రాంతాల్లో ఆడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో వారికి తెలిసిన వారిని పిలిపించి పోటీలను మమ అనిపిస్తున్నారు.

క్రీడాకారులు రాక పోవడంతో మైదానంలో ఖాళీగా కూర్చొన్న పీడీలు

టిడిపి వాగ్దానాలను నమ్మొద్దు : కేతిరెడ్డి

ప్రజాశక్తి-బత్తలపల్లి

పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సంగాల, వరదాపురం, విశ్వనాథపురం, చిన్నకుంటపల్లి, ఓబుళాపురం, కోడేకండ్ల, రామాపురం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో టిడిపి నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నార న్నారని, వారి మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పీటీసీ కోటి సుధ, కమతం ఈశ్వరయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, బగ్గిరి బయపరెడ్డి, చల్లా శ్రీరాములు, బండి సరస్వతి, బండి వీరానారప్ప, బండి నాగభూషణ పాల్గొన్నారు.

రూ. 4.58 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సచివాలయం పరిధిలో రూ. 4.58కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గురువారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు చెందిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్ పాలనలో సాకారమవుతోందన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోనే పాలన జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, సర్పంచి బండి సరస్వతి, ఎంపిటిసి బండి కాములమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరతో కందుల కొనుగోలు : జెసి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో కందులు సాగు చేసిన రైతుల నుంచి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 7వేలు చెల్లించి రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 27,111 హెక్టార్లలో 21,035 మంది రైతులు కంది పంటను సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ ద్వారా తెలిసిందన్నారు. కంది పంట అమ్మదలచిన ఆర్‌బికెలో సంప్రదించి పంట అమ్మకానికి నమోదు చేసుకోవాలన్నారు.

'చిత్రావతి' బాధితులకు న్యాయం చేస్తాం : శ్రీరామ్

ప్రజాశక్తి-ముదిగుబ్బ

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు బాధితుల్లో కొందరికి మాత్రమే పరిహారం ఇచ్చి మిగిలిన వారికి అన్యాయం చేశారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు, ఇళ్లు కోల్పోయిన వారి విషయంలో కూడా రాజకీయాలు చేస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. 'బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండల పరిధిలోని బూదనాంపల్లి, రాఘవంపల్లి, చిన్నకోట్ల, ఎర్రగుంటపల్లి, మొగలచింతపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అంతకుముందు గ్రామస్తులు శ్రీరామ్‌కు ఘనంగా స్వాగతం పలికి భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. శ్రీరామ్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. చిన్నకోట్ల పంచాయతీ, ఎర్రగుంటపల్లి, మొగల చింతపల్లి గ్రామాలకు చెందిన చిన్న పెద్దన్న, నారప్ప, వరదప్ప, తదితర వైసిపి నాయకులు శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరారు.

'వ్యూహం'ను అడ్డుకుంటాం : టిడిపి

ప్రజాశక్తి-పెనుకొండ

సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ తీసిన వ్యూహం సినిమా ప్రదర్శనను థియేటర్లలో అడ్డుకుంటామని టిడిపి నాయకులు హెచ్చరించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ సినిమాలు వినోదం, ఆహ్లాదం, జ్ఞానం, సమాజాన్ని చైతన్య పరిచేలా ఉండాలన్నారు. కానీ వర్మ వ్యక్తిగతంగా డబ్బు ఆర్జించడమే ధ్యేయంగా సినిమాలు తీసి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌పై వ్యూహం లాంటి కల్పిత చిత్రాలు చేయడం దారుణం అన్నారు. వ్యూహం సినిమాను థియేటర్లో ప్రదర్శిస్తే టిడిపి ఆధ్వర్యంలో ముట్టడిస్తాం తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రవిశంకర్, హుజురుల్లాఖాన్, జావేద్‌బాషా, పుల్లగూరల శ్రీనివాసులు, రియాజ్, వాజిద్, బెల్లం శంకర, అల్తాఫ్, దాదు, రఫీ, సయ్యద్ మొయిన్, చంద్ర, రామాంజనేయులు, కొండాపురం శరత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెద్దాం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక షాదీ మహల్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పంచుకున్నారు. సుధాకర్ మాట్లాడుతూ కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీల్లో ఎంపికైన నాయకులకు సుధాకర్‌తో పాటు కోటా సత్యం, బాలాజీ మనోహర్ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెటి.శ్రీధర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనితమ్మ, నాయకులు శ్యామ్‌వాజ్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షుడు పుట్ల గంగాద్రి, అశ్వర్థ నారాయణ, ఆదిమూర్తి, పటాన్ గౌస్ బాషా, కొండకమర్ల బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పోస్ట్ కార్డు ఉద్యమం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా 17వ రోజైన గురువారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు పోస్ట్ కార్డులు చేత బూని నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు పలు డిమాండ్లతో కూడిన పోస్టుకార్డులను సిఎం జగన్‌కు పంపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాల్ల అంజి, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నాగమణి, కోశాధికారి మంజుల, అన్ని సెక్టార్ల నాయకురాళ్లు, పాల్గొన్నారు. **పెనుకొండ**లో అంగన్వాడీలు పోస్ట్ కార్డు ద్వారా సిఎం జగన్‌కు సమస్యలు విన్నవించారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు బావమ్మ, జయమ్మ, వరలక్ష్మి, పార్వతమ్మ, అనిత, శ్యామల, గౌరీ, లక్ష్మీదేవి, అనూష, అంగన్వాడీలు పాల్గొన్నారు. **అమరాపురం** తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. దీక్షలో సిఐటియు నాయకుడు మహబూబ్‌ఖాన్, యూనియన్ లీడర్లు నాగమణి, అనసూయమ్మ, మంజుల, చంద్రకళ, నాగరత్నమ్మ, సారక్క, పాల్గొన్నారు. **లేపాక్షి**లో అంగన్వాడీలు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ధనలక్ష్మి, భాగ్యమ్మ, రాజమ్మ, శశికళ, మాధవి, పార్వతి పాల్గొన్నారు. **చిలమత్తూరు**లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక పోస్టాఫీసులో పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ, అంగన్వాడీ లు పద్మావతి, రామతులసి, ఈశ్వరమ్మ, బృందమ్మ, శారద, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు. **మడకశిర** పట్టణంలో అంగన్వాడీలు సమ్మె చేపట్టి 17 రోజులు అయిన సందర్భంగా గురువారం వినూత్నంగా 17 సంఖ్య ఆకారంతో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా నాయకురాళ్లు శ్రీదేవి, ఉషారాణి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు. ప్రతి అంగన్వాడీ సిబ్బంది తమ సమస్యలను పోస్టుకార్డులో రాసి సిఎం జగన్‌కు పోస్ట్ చేశారు. **గోరంట్ల** తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్లు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. వారు మాట్లాడుతూ మా సమస్యలను పోస్టుకార్డు ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నా మన్నారు. **సోమందేపల్లి**లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక సాయిబాబా గుడి ఆవరణలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీల మండల కార్యదర్శి శోభారాణి, చంద్రకళ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

లేపాక్షిలో పోస్టుబాక్సులో కార్డులు వేస్తున్న అంగన్వాడీలు

గుడిబండలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహాదేవమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరవధిక దీక్షలను కొనసాగించారు. కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు సిఎం జగన్‌కు పోస్టు ద్వారా ఉత్తరాలు పంపారు. కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీ టీచర్లు ఇందుమతి, హెల్పర్లు పాల్గొన్నారు. **హిందూపురం**లో అంగన్వాడీలు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. అంతకుముందు సద్భావన్ సర్కిల్ నుంచి పరిగి బస్టాండ్ వరకూ ర్యాలీగా వెళ్లి అక్కడ వైఎస్ విగ్రహం ముందు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాంబశివ, యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ రేపటి నుంచి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్లు శైలజ, శిరీష, వరలక్ష్మి, సాహేరా, అంగన్వాడీలు పాల్గొన్నారు.

చిలమత్తూరు: పోస్టుబాక్సులో కార్డులు వేస్తున్న అంగన్వాడీలు

పెనుకొండ: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

పుట్టపర్తి : పోస్టుకార్డులు చూపిస్తున్న అంగన్వాడీలు

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మున్సిపల్ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి గంగాధర్ హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. వీరికి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ధర్మవరం మున్సిపాలిటీ యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రసాద్ మద్దతు పలికారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గోవిందు, రామయ్య, పెద్దన్న, నరసింహులు, నాగార్జున పాల్గొన్నారు.

హిందూపురంలో పనిముట్లతో నిరసన తెలుపుతన్న మున్సిపల్ కార్మికులు

హిందూపురం : ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఊడ్చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు ముందుగా పనిముట్లను చేతిలో పట్టుకుని ఇందిరా పార్కు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జగదీష్, మున్సిపల్ కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు ఆనంద్, గురునాథ్, బాబయ్య, చంద్ర, రంగనాథ్, సిఐటియు నాయకులు రాజప్ప, రామకష్ణ, కిరణ్, కేపీఎస్ జిల్లా కార్యదర్శి రమణ, రామచంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలో మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించి ధర్నా చేపట్టారు. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంత వరకూ దశల వారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

శంకరనారాయణకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి-గోరంట్ల

2024 సార్వత్రిక ఎన్నికల్లో శంకరనారాయణకు పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే మండలంలో వైసిపికి, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని ఆ పార్టీ మండల నాయకులు స్పష్టం చేశారు. వారు గురువారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకరనారాయణ పదేళ్లుగా ప్రజలు, వైసిపి నాయకులకు అందుబాటులో ఉంటూ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఇలాంటి వ్యక్తిని కాదని ఎవరినో ఇన్‌ఛార్జిగా నియమిస్తే రాబోయే ఎన్నికల్లో వైసిపి కోసం పని చేయమని తెగేసి చెప్పారు. సమావేశంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపిపి మూర్తి, సర్పంచి సరోజనాయక్, మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, టౌన్ కన్వీనర్ ధనారెడ్డి, సర్పంచులు ప్రభాకర్‌రావు, గంగప్ప, రామాంజనేయులు, ఆది, అశ్వత్థరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త వ్యక్తికి సపోర్ట్ చేయలేం : వైసిపి

సోమందేపల్లి : పెనుకొండ వైసిపి టికెట్‌ను ఎమ్మెల్యే శంకరనారాయణకే ఇవ్వాలని, కొత్త వ్యక్తులకు కేటాయిస్తే పని చేయలేమని మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తేల్చి చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపిపి గంగమ్మవెంకటరత్నం, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో శంకరనారాయణకే టికెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు వేణుగోపాల్, సర్పంచులు లలితమ్మ లక్ష్మీనరసప్ప, రామాంజనేయులు, గిరిజమ్మ నాగరాజురావు, పరంధామ, ఎంపిటిసిలు పూజారి ఈశ్వరయ్య, నాగప్ప, వైసిపి నాయకులు గజేంద్ర, ఆదినారాయణరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ : కళ్యాణదుర్గం ప్రజలు ఉషశ్రీని వద్దంటే పెనుకొండకు ఎలా పంపిస్తారని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్‌ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ శంకరనారాయణకే ఇవ్వాలని కోరారు. వారితో పాటు టౌన్ కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద రొద్దం మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ శంకరరాయణకే ఇవ్వాలి, వేరే వారికిస్తే వైసిపి విజయం కష్టమన్నారు. పార్టీ పెద్దలు మరోసారి ఆలోచించి నిర్ణయం మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, బి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ డి.శ్రీనివాసులు, మారుతిరెడ్డి, రవిశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కెపి.శ్రీనివాసులు, పరమేష్, సోమిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తా

వైసిపి కబ్జాలు, అరాచకాలు, దాడులకు అడ్డుకట్ట వేస్తా : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నుంచి పోటీ చేసి లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ స్పష్టం చేశారు. కేతిరెడ్డి ధర్మవరం చెరువును హంద్రీనీవా నీటితో నింపితే రాజకీయాలు వదలిలేస్తానని సవాల్ చేశారు. పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయం లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో వైసిపి ప్రభుత్వం, ఎమ్మెల్యే కేతిరెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో రౌడీయిజం, దౌర్జన్యం, అరాచాకాలు హెచ్చుమీరాయని, తమ ప్రభుత్వం రాగానే దోచుకున్న సొమ్మంతా కక్కిస్తానని హెచ్చరించారు. 2009లో ఖాళీ చేతులతో వచ్చిన కేతిరెడ్డి 628 ఎకరాలు కొనుగోలు చేశారంటే అదంతా ఎవరి సొమ్ము అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అక్రమాలకు సహకరించిన రెవెన్యూ అధికారులు ఎక్కడున్నా చర్యలు తప్పవన్నారు. తాను ఎమ్మెల్యేగా 2014-2019లో రూ. 3,387 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే కేతిరెడ్డి రూ. 3,400 కోట్ల అవినీతికి పాల్పడి, ఎందరో ఆత్మహత్యలకు కారకుడయ్యారన్నారు. రేగాటిపల్లి, చిగిచెర్ల సొసైటీ భూముల్లో అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యాంగా పంపిణీ చేశారన్నారు. చిత్రావతి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ రోజుకు రూ. 2కోట్ల చొప్పున వెనుకేసుకున్నారన్నారు. బత్తలపల్లిలో రామయ్యను హత్య చేయించగా ప్రశ్నించిన అతడి తనయుడిపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం చూస్తుంటే పోలీసులు కేతిరెడ్డికి ఎలా ఊడిగం చేస్తున్నారో స్పష్టమవుతుందన్నారు. ఆయనతో పాటు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్, చిలకం సూర్యనారాయణరెడ్డి, దుస్సా క్రిష్ణ, దేవేంద్రనాథ్‌రెడ్డి, గంధమనేని నారాయణస్వామి, మార్కెట్ రహీం, బోడగల గిరిధర్, బెస్త శివ ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ గోనుగుంట్ల

కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాతలు

కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

మడకశిర : రొళ్ల మండలం కాల్వేపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ రంగనాథ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి గురువారం కర్నాటకలోని బరగురు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఉమాదేవి, రమేష్ రూ. 70 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కాంతరాజు, రాజన్న, గోవిందేగౌడ్, రంగనాథ్, ఎస్.తిమ్మప్ప, రంగప్ప, రమేష్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లికి చెందిన నాయీ బ్రాహ్మణుడు నాగరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. ఈ మేరకు గురువారం రాష్ట్ర నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు బాలగురుస్వామి నుంచి నియామక పత్రం అందుకున్నాడు. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న నాగరాజు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా భయపరెడ్డి

మడకశిర : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని మనూరు గ్రామానికి చెందిన భయప రెడ్డిని నియమించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పుట్టపర్తిలో నిర్వహించిన సమావేశంలో భయపరెడ్డికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ నియామక పత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల భయపరెడ్డి పార్టీ అధిష్టానం, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న భయపరెడ్డి

కదిరి వైసిపిలో అంతర్మథనం

సిట్టింగ్ స్థానంలో కొత్త వ్యక్తికి టికెట్ అంటూ ప్రచారం

ప్రతిసారీ అభ్యర్థి మార్పుపై ఆ పార్టీ నేతల్లో అసహనం

ప్రతిపక్ష పార్టీల్లోకి పక్క చూపులు

సంక్రాంతి తరువాత వలసలు..?

ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నివాసం వద్ద ఆయన మద్దతుదారులు

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కదిరి నియోజకవర్గం వైసిపి నేతల్లో అంతర్మథనం నెలకొన్నట్లు కన్పిస్తోంది. 2019 ఎన్నికల్లో కదిరిలో ఆ పార్టీ అభ్యర్థి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేశారు. అప్పట్లో అనంతపురం జిల్లా వైసిపి ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన ఎంపీ మిథున్ రెడ్డి ఎన్నికలకు మూడు నెలల ముందే కదిరి సమన్వయ కర్తగా ఉన్న సిద్ధా రెడ్డిని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. సిద్ధారెడ్డి ఆ ఎన్నికల్లో విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లారు. ఐదేళ్లు గడవగానే వైసిపిలో మార్పులు చేసుకుంటున్నాయి. 2024లో కదిరి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేని కాదని కొత్త అభ్యర్థిని బరిలోకి దింపుతోందనే ప్రచారం గత మూడు రోజులుగా పెద్దఎత్తున జరుగుతోంది.

ప్రజాశక్తి- కదిరి టౌన్

కదిరి వైసిపికి కొత్త అభ్యర్థి రాబోతున్నారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ పార్టీలో భిన్నవాదనాలు విన్పిస్తున్నాయి. 2014లో ఎన్నికల్లో వైసీపీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న అప్పటి కదిరి సమన్వయ కర్త ఇస్మాయిల్‌ను కాదని, టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన వ్యక్తికి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. అప్పటి వరకు సమన్వయకర్తగా ఉన్న వ్యక్తికి మొండి చేయి చూపించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ విజయం సాధించగా, కదిరిలో వైసిపి అభ్యర్థి గెలుపొందారు. రెండు సంవత్సరాలు తర్వాత వైసిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి తిరిగి టిడిపిలో చేరారు. తదనంతర పరిణామంలో కాంగ్రెస్ నుంచి వైసీపీలో చేరిన సిద్ధారెడ్డిని వైసిపి సమన్వయ కర్తగా నియమించారు. ఈయనతో పాటు వైసీపీ ఆవిర్భవం నుంచి పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న నేతలు కదిరిలో చాలా మందే ఉన్నారు. పూల శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి చెందిన బత్తలహరి ప్రసాద్, మైనార్టీ నాయకులు సాదాత్ తదితరులు వైసిపిలో చురుకైనా నాయకులుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. స్థిరమైన నాయకత్వం కాకుండా తరచూ ఎన్నికల వేళ డబ్బులు ప్రధానం అన్నట్లు ఆర్థిక బలం ఉన్న నాయకులను వైసిపి తెరపైకి తెస్తోందనే భావన బలంగా విన్పిస్తోంది. గత ఎన్నికల ముందు నుంచి ఒక నాయకుని వెంట నడిచి ఆయన గెలుపునకు కషి చేసి తర్వాత మళ్లీ మరో నేత వెంట ఎలా నడిచేదంటూ ఆ పార్టీ ద్వితీయ శ్రేణులు నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు వచ్చే నాయకులు ఫలితాల తరువాత అదే పార్టీలో ఉంటారా... లేదా.? అన్న అనుమానాలను సైతం కింది స్థాయి నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

సంక్రాంతి తర్వాత వలసలు..?

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సాగునీటీ ప్రాజెక్టుల విధ్వంసంపై పోరుయాత్రను గత 5 నెలల క్రితం చేపట్టారు. ఈసందర్భంగా చంద్రబాబు కదిరి టిడిపి అభ్యర్థిగా కందికుంట వెంకటప్రసాద్ 2024 ఎన్నికల బరిలో ఉంటారనే సంకేతాలు ఇచ్చారు. ఈ నిర్ణయం టిడిపి ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఓ స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చింది. 20 ఏళ్లుగా కందికుంట సారథ్యంలో టిడిపి ముందుకు వెళ్తోంది. నాయకులు కూడా ఆయన్ను అనుసరిస్తున్నారు. కందికుంట గెలుపునకు టిడిపి నాయకత్వం మొత్తం పని చేసేలా పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇక వైసిపి అధికారంలో ఉన్నా తమకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆ పార్టీ శ్రేణులు టిడిపి వైపు చూస్తున్నాయి. ఇప్పటికే తలుపుల మండలానికి చెందిన దాదాపు 500 మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇటీవల చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేని కాదని మరో వ్యక్తికి వైసిపి టికెట్టు ఇస్తుందనే ప్రచారం నడుస్తున్న నేపథ్యంలో సంక్రాంతి తరువాత మరికొందరు వైసిపి నాయకులు కూడా టిడిపిలో చేరుతారనే ప్రచారం జోరుగా నడుస్తోంది. ఇదే జరిగితే వైసిపికి ఎన్నికల ముందు పెద్ద దెబ్బపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఒక్క ఎంపిపి పేరుకూడా చెప్పలేని వారికి టిక్కెట్టా..?

కదిరి వైసిపి నేతలు

ఏ ఒక్కరోజూ వైసీపీ జెండా పట్టుకుని జనాల్లోకి వెళ్లకుండా, కనీసం నియోజకవర్గంలో ఒక ఎంపిపి పేరుకూడా తెలియని వ్యక్తికి టికెట్టు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అభిమానులు స్పష్టం చేశారు. కదిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మార్పు అంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో కదిరి పట్టణంలో వైసిపి నాయకులు గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. దత్త కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, టికెట్ ఆశిస్తున్న వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసి, ప్రజల మధ్యనే తాము ఉంటున్నామన్నారు. పదేళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న సిద్ధారెడ్డి, పూల శ్రీనివాసరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, బత్తల హరిప్రసాద్, మైనార్టీ నాయకులు సాదత్ అలీ, వేముల ఫర్హానా ఫయాజ్ ఇలా చాలా మంది ఉన్నారన్నారు. వీళ్లందరినీ కాదని కనీసం నియోజకవర్గంలో ఒక ఎంపీపీ పేరు కూడా తెలియని వ్యక్తికి వైసీపీ టికెట్ కేటాయించడం సబబు కాదన్నారు. ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి టికెట్టు కేటాయించకపోతే కదిరిలో ఫ్యాన్ ఆగిపోవడం ఖాయం అన్నారు. ఒకవేళ మైనార్టీలకే వైసీపీ టికెట్ కేటాయించాలని అనుకుంటే పార్టీలో పని చేసిన మైనార్టీ నాయకులకు ఎవరికి ఇచ్చినా అభ్యంతరం లేదన్నారు. సమావేశం ముగింపు అనంతరం నాయకులు ర్యాలీగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నివాసానికి చేరుకున్నారు. సిద్ధారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు జిలాన్‌తో పాటు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్య

నల్లచెరువు : మండల పరిధిలోని గురికానిపల్లి గ్రామానికి చెందిన మునిరెడ్డి కుమారుడు దినేష్(17) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఎస్ఐ లింగన్న తెలిపిన వివరాలు.. దినేష్ తీవ్రమైన కడుపు నొప్పి కారణం గా సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాడుతో ఉరి వేసుకొన్నాడు. వేలాడుతుండగా తల్లి చూసి కిందకు దింపగా అప్పటికే మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మడకశిర : మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామం సమీపంలో మడకశిర-పావగడ రహదారి పక్కన గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. ఎవరైనా గుర్తిస్తే మడకశిర పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లోకేష్ తెలిపారు.

బాలికను వేధించిన కేసులో జీవితకాల శిక్ష

చిలమత్తూరు : బాలికను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి జీవిత కాల శిక్ష, రూ. 5 వేల జరిమాన, రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని అనంతపురం స్పెషల్ పోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. వివరాలు.. గత ఫిబ్రవరి లో మండల పరిధిలోని నల్లరాళ్లపల్లి గ్రామంలో ఓ బాలికను అదే గ్రామానికి చెందిన సి.శ్రీనివాసులు(36) లైంగికంగా వేధించగా బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు విచారణ అనంతరం నేరం రుజువు కావ డంతో అనంతపురం జడ్జి రాజ్యలక్ష్మి అతడికి జీవితఖైదు, రూ. 5వేలు జరిమానా, బాధిత బాలికకు రూ. 5లక్షల పరిహారం అందజేయాలని తీర్పునిచ్చారు. దీంతో హిందూపురం డిఎస్పీ కంజాక్షన్ రూరల్ సిఐ వేణుగోపాల్, చిలమత్తూరు ఎస్ఐలు గంగాధర్, గురుస్వామిలను ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి అభినందించారు.

ఆలయానికి భంభం హోటల్ అధినేత విరాళం

ధర్మవరం టౌన్ : మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయానికి పట్టణంలోని భం భం హోటల్ అధినేత పార్వతి శంకర్ రూ. 4.5 లక్షల విరాళం అందజేశారు. పార్వతి శంకర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, భార్య జ్ఞాపకార్థం ఆలయంలో గది నిర్మాణానికి ఈ విరాళం అందజేశానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గదిని ప్రారంభిస్తున్న పార్వతీశంకర్

పట్టు రైతులు, రీలర్లకు ఇన్సెంటివ్ చెల్లించాలి

హిందూపురం : పట్టు రైతులు, పట్టు రీలర్లకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పట్టు రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యలయం ముందు పట్టు రైతులు, రీలర్లు ఆందోళన నిర్వహించి, రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఇన్సెంటివ్‌లు విడుదల చేయాలని, లేనిచో జనవరి 2న ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట, 8న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు చైతన్య గంగిరెడ్డి, సోమశేఖర్, జయరామిరెడ్డి, ఆదినారాయణ, సోమశేఖర్‌తో పాటు పట్టు రైతులు, రీలర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.



వినతి ఇస్తున్న పట్టు రైతు సంఘం, రీలర్ల సంఘం నాయకులు

నేడు, రేపు మిల్లెట్స్‌పై జాతీయ సదస్సు

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని గౌనివారిపల్లి సమీపంలో ఉన్న బెస్ట్ యూనివర్సిటీ లో ఈ నెల 29, 30 తేదీల్లో వ్యవసాయ ఆవిష్కరణలు, మిల్లెట్స్ రెవల్యూషన్‌పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు బుధవారం తెలిపారు. వర్షపాతం తక్కువ ఉన్న రాయలసీమ ప్రాంతంలో మిల్లెట్స్(కొర్రలు, సామలు, సజ్జలు, జొన్నలు) లాంటి పంటలను ఎలా పండించాలి, తదితర విషయాలపై చర్చిస్తారన్నారు. సదస్సుకు దేశంలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి శాస్త్రవేత్తలు హాజరవుతారని, కావున రైతులు పాల్గొని పంటలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

పుట్టపర్తి అర్బన్ : రెవెన్యూ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ హెచ్చరించారు. జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విఆర్ఎలు కలెక్టరేట్‌లో డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పిం చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, బ్యాళ్ల అంజి, పైపల్లి గంగాధర్, వీఆర్ఏ యూనియన్ నాయకులు ఆంజనేయులు, శ్రీరాములు, భాష తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న విఆర్ఎలు

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి,కదిరి

O.S.NO:398/2021

Between:
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, N.P.Kunta Branch వారు Rep by its Senior Manager, Kadiri ...Plaintiff

మరియు

D.1:సానం జయనమ్మ W/o పాపి రెడ్డి,
D.2:జె.మహేశ్వర రెడ్డి S/o చిన్న శివా రెడ్డి, Both are R/at గౌకనపల్లి గ్రామం, నంబులపూలకుంట మండలం, శ్రీ తస్యసాయి జిల్లా. ...Defendants

పై దావాలోని D.1 మరియు D.2 పతివాదులకి దావా సమన్లు

పై దావాలో వాది (ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, N.P.Kunta Branch వారు) ప్రతివాదులు D1 మరియు D2 అయిన మీ పైన బ్యాంకుకు రావలసిన లోను మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసి యున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 03/01/2024వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున మీరు 03/01/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా:03/01/2024
స్థలం:కదిరి

జి.గురులింగస్వామి,బి.ఎ.,బి.ఎల్
వాదితరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,కదిరి

O.S.NO:336/2021

Between:
జనార్ధన్ రెడ్డి S/o కె.నాగిరెడ్డి, డోర్ నెం.1-168-4, ముదిగుబ్బ గ్రామము మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది

మరియు

పి.వెంకటప్ప ...ప్రతివాది

పతివాదికి దావా నోటీసు

To
పులి వెంకటప్ప S/o పి.రంగయ్య, డోర్ నెం.1/79 వేళ్ళమద్ది గ్రామం, నల్లమాడ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

అను మీ పైన వాది అయినటువంటి కె.జనార్ధన్ రెడ్డి తనకు రావలసిన బాకీ వసూలు నిమత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై వారి కోర్టు నందు 05/01/2024వ తేదిన వాయిదా ఉన్నది. సదరు మీరు ఉదయం 10:30 గం॥లకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమంలో తార్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా:05/01/2024
స్థలం:కదిరి

కె.గంగాధర, బి.కామ్.,బి.ఎల్
వాదిపరం వకీలు, కదిరి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,కదిరి

O.S.NO:285/2021

Between:
కొత్తపల్లి గంగాచారి @ S/o కొత్తపల్లి గంగాధరచారి, డోర్ నెం.1-399,మెయిన్ రోడ్ ముదిగుబ్బ గ్రామము మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది

మరియు

మెగావత్ రామస్వామి ...ప్రతివాది

పతివాదికి దావా నోటీసు

To
మెగావత్ రామస్వామి S/o మెగావత్ కులాయ్ సేవే నాయక్, ఎల్.ఎఫ్.ఎల్. హెడ్ మాస్టర్, ఎం.పి.పి.స్కూల్ ఆలమూరు, అనంతపురం జిల్లా.

అను మీ పైన వాది అయినటువంటి కొత్తపల్లి గంగాచారి @ చిట్టి, తనకు రావలసిన బాకీ వసూలు నిమత్తమై పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తం పై వారి కోర్టు నందు 11/01/2024వ తేదిన వాయిదా ఉన్నది. సదరు మీరు ఉదయం 10:30 గం॥లకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమంలో తార్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా:11/01/2024
స్థలం:కదిరి

వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ.,బి.ఎల్
వాదిపరం వకీలు, కదిరి

పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న కదిరి నియోజకర్గ ఇన్‌ఛార్జి కందికుంట

'కందికుంట' ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాసంలో దేశాయి విధురశేఖర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ తొట్లి రెడ్డిశేఖర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తనకల్లు మండలం గుంజువారిపల్లికి చెందిన వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. సుధాకర్, వాల్మీకి, మార్పూరి శివన్న, వెంకటదాసు, మాయకుంట్ల వెంకటరమణ, రాయపాటి వెంకటరమణ, శ్రీనివాసులు, మార్పురి లక్ష్మన్న, గంగన్న, వెంకటరమణ, గంగన్న, మహేష్ టిడిపిలో చేరగా కందికుంట వారికి పసుపు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగేంద్రప్రసాద్, రాజారెడ్డి, ఆనంద్‌రెడ్డి, మహబాషా, మాధవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రెడ్డివారిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన నూతన జెసి

పుట్టపర్తి రూరల్ : జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ కుమార్ గురువారం ఎస్పీ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారు జిల్లా పరిస్థితులపై చర్చించారు.

నేడు గుండె వైద్య శిబిరం

ముదిగుబ్బ : మండల పరిధిలోని మలకవేమల క్రాస్‌లో ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో శుక్రవారం మార్క్ గుండె హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి తిరుమల సేవేనాయక్ తెలిపారు. ఈ శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

వైసిపి పెద్దలు, అధిష్టానం నిర్ణయం శిరోధార్యమని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నిర్ణయించినా వైసిపి గెలుపునకు పార్టీ శ్రేణులంతా కలిసి పని చేస్తామని తెలిపారు. సిఎం జగన్ నాయకత్వంలో మనమంతా పనిచేస్తున్నామని, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. పెద్దలతో చర్చించి నిర్ణయాలు తీసుకుందామని, అంతవరకూ ఓపికతో ఉండాలన్నారు. వరుసగా రెండుసార్లు కదిరి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేశామని, మూడో సారి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : మండల పరిధిలోని అప్పరాచెరువు గ్రామంలో గురువారం అధికారులు కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. కందిపంటలో ఎఎస్ఒ లక్ష్మీనరసింహశర్మ, విహెచ్ఎ చరిత పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్, రైతులు పాల్గొన్నారు

క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర': కలెక్టర్

ప్రజాశక్తి-పెనుకొండ

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితీయడం వారిలో నైపుణ్యాలను మరింత పెంచడమే 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన 'ఆడదాం ఆంధ్ర' పోటీల్లో కలెక్టర్ పాల్గొని వాలీబాల్ టీం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. అనంతరం ఓ జట్టుకు జిల్లా కలెక్టర్ మరో జట్టుకు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ప్రాతినిధ్యం వహించారు. వారు క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం వాలీబాల్ క్రీడను వీక్షించారు. అంతకుముందు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, ఎంపిడిఒ శివశంకరప్ప, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : క్రీడలను ప్రోత్సహించడానికే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప తెలిపారు. రొళ్ల మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం బాలుర పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రవికుమార్, హులికుంట సచివాలయం ఇన్‌ఛార్జి కోకిల, పిడి చంద్ర శేఖర్, రత్నగిరి హైస్కూల్ పిడి మోహన్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సబ్‌కలెక్టర్, కలెక్టర్

క్రీడలతో శారీరక దృఢత్వం : కమిషనర్

కదిరి అర్బన్ : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు ఉల్లాసం, ఆరోగ్యం, తదితర ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు పేర్కొన్నారు. స్థానిక బాలికల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రికెట్, షటిల్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలు నిర్వహించామన్నారు. షటిల్ పోటీల్లో అడపాల వీధి సచివాలయం పరిధిలోని సాయి, మద్దిమడుగు యగ్నేష్ విజయం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు, సచివాలయ సిబ్బంది, పిఇటిలు పాల్గొన్నారు.

హామీలు మరచిన సిఎం జగన్ : గోనుగుంట్ల

అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్ : అంగన్వాడీలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సిఎం జగన్ నెరవేర్చ కుండా వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించా రు. సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో అంగన్వాడీలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలపడంతో పాటు రూ. 1 లక్ష అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు సిఎం అవుతారని మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఉద్యోగులను వేధిస్తున్న ప్రభుత్వం

వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను వేధిస్తోందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు సంఘీభావం తెలిపి రూ. 50 వేలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఉద్యోగులతో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని మీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయనతో పాటు నాయకులు సుదర్శన్‌రెడ్డి, డిష్ రాజు, దుస్సా క్రిష్ణ, సరితాల బాషా, బోడగల గిరిధర్, నారాయణస్వామియాదవ్, నబిరసూల్, రాప్తాటి రాము, చిలకం సూర్యనారాయణరెడ్డి, గంధమనేని నారాయణస్వామి, ముల్లా షెక్షావలి ఉన్నారు.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-మడకశిర

డా॥శ్రీనివాసమూర్తి

ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహించి కరువుపై చర్చించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని మాజీ జడ్పిటిసి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ 4 నెలలుగా జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా అధికార యంత్రాంగం పంచాయతీరాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించడంతో పాటు సకాలంలో మండల, జడ్పి జనరల్ బాడీ మీటింగ్‌లు నిర్వహించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. గ్రామాల్లో వేసవికి ముందే తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, పశుగ్రాసం లేక మూగజీవాలు కబేళాలకు తరలిపోతున్నాయని, విద్యుత్ కోతలతో బోర్ల కింద పంటలు ఎండిపోతున్నాయని, ఉపాధి హామీ అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. పొట్టకూటి కోసం వేలాది వ్యవసాయ కార్మిక కుటుంబాలు వలస వెళ్లాయన్నారు. కావున తక్షణమే జడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహించి కరువు ఉపశమన చర్యలు చేపట్టాలని జడ్పి ఛైర్‌పర్సన్‌ను, సిఇఒను డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తచెరువు : మండల పరిధిలోని కోడపగానిపల్లికి చెందిన ఈడిగ జగన్మోహన్(51) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి ఆ గ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేలు అందజేశారు. ఆయన వెంట సర్పంచి అలివేలమ్మ, లోచర్ల రాజారెడ్డి, సింగిల్‌విండ్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ఎంపిటిసి వరలక్ష్మి, లక్ష్మీనారాయణరెడ్డి, భయపరెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ధర్మవరం టౌన్ : ఈవిఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై గురువారం ఎంఇఒలు గోపాల్ నాయక్, రాజేశ్వరి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని శ్రీసత్య కృప మహిళా డిగ్రీ కళాశాలలో ఈఇఎంలో ఓటు ఎలా వేయాలని విద్యార్థులకు సూచించారు. ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ప్రతి ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ మల్లికార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

రొద్దం : ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో మండల పరిధిలోని నారనాగేపల్లి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న అక్షయ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రంగప్ప గురువారం తెలిపారు. అక్షయ జనవరి 2 నుంచి 5వ తేదీ వరకూ ఛత్తీస్‌ఘర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ తెలిపారు. అక్షయను హెచ్‌ఎం, పిఇటి, ఉపాధ్యాయులు అభినందించారు.

సిఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే తనయుడు

మడకశిర : సిఎం జగన్‌ను గురువారం సిఎం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తనయుడు దినేష్ కలిశారు. మడకశిర వైసిపి ఇన్‌ఛార్జిగా ఇతరులు వస్తున్నారని వదంతులు రావడంతో ఎమ్మెల్యే తనయుడు సిఎంను కలిసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే తిప్పేస్వామికి టికెట్ రానిపక్షంలో యువకుడు, విద్యావంతుడు డాక్టర్ దినేష్‌కి టికెట్ కోరుతున్నట్లు సమాచారం. సిఎం జగన్‌ను డాక్టర్ దినేష్ కలవడం చర్చనీయాంశంగా మారింది.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్జి

ప్రజాశక్తి రూరల్ : కోర్టు క్యాలెండర్‌కు అనుగుణంగానే ప్రజాశక్తి క్యాలెండర్‌ను రూపొందించడం అభినంద నీయమని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె.రాకేష్ పేర్కొన్నారు. ఆయన గురువారం కోర్టు ఛాంబర్‌లో ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జడ్జి మాట్లాడుతూ ప్రజాశక్తి క్యాలెండర్ ఆ సంస్థ చిత్తశుద్ధికి దర్పణంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అసోసియేషన్ న్యాయవాది లెక్కల యదుభూషన్, కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్ , క్లర్క్ మారుతి, పాత్రికేయులు మహేష్, బసప్ప, లక్ష్మీనారాయణ, సాయి పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల తొలగింపుపై ఫిర్యాదు

ముదిగుబ్బ : స్వచ్ఛభారత్ కార్మికుల తొలగింపుపై గురువారం సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న కలెక్టరేట్‌లో సిపిఎం, సిఐటియు నాయకులతో కలిసి డిఆర్‌ఒ కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం, సిఐటియు నాయకులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న వీరిని తొలగించడం తగదన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్లో వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ భవనం ప్రారంభం

నల్లచెరువు : నల్లచెరువు-1 గ్రామ సచివాలయ నూతన భవనాన్ని గురువారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ తన సుదీర్ఘ పాదయాత్ర సమయంలో ప్రజల సమస్యలను గుర్తించి వాటన్నిటినీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థల ద్వారా పరిష్కరించారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చి వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శకుంతల, తహశీల్దార్ రవికుమార్, ఎంపిపి కె.రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, వైసిపి మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, జెసిఎస్ కన్వీనర్ రాజప్ప, సర్పంచి పంచరత్నమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లచెరువు : స్థానిక ఎమ్మార్సీలో గురువారం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహిర్ ఆధ్వర్యంలో ఎంఇ ఒలు తిరుపాల్‌నాయక్, చెన్నకేశవ కుమార్ యుటిఎఫ్-2024 డైరీ, క్యాలెండర్, అధ్యాపక దర్శినులను ఆవిష్క రించారు. ఎంఇఒలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలకు యుటిఎఫ్ ఎప్పుడూ ముందుం టుందన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి విద్యార్థుల కోసం ఏటా మోడల్ పేపర్స్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎంలు విజయలక్ష్మి, తాహిర్, మండల గౌరవాధ్యక్షులు మహబూబ్‌బాషా, మండల అధ్యక్షుడు రవివర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్‌నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆజంబాషా, నజీర్‌బాషా, ఆనంద్, గౌస్‌ఖాన్, వేణుగోపాలరావు, అనిల్, భాస్కర్, రియాజ్, పాల్గొన్నారు.